# మానవుని యొక్క ద్వంద్వ స్వభావము

## The Dual Nature of Man

**పాఠ్యోద్దేశము :** పది ఆజ్ఞల వంటి ధర్మశాస్త్రము క్రింద లోకములో ఆదామునందు ఉన్న మనుష్యుడు దేవునికి ఫలమును ఉత్పత్తి చేయలేడు. ఎందుకంటే అతడు ద్వంద్వ స్వభావము కలిగియున్నాడు-అని తెలియజేయుట.

**లేఖనము:** రోమా 7:4-6.

**పదనిర్వచనము:**

1. శరీరము (గ్రీకు పదము సార్క్స్, sarx) బైబిలులో ఈ పదము బాగా వాడబడింది.
   - ఎ. గలతీ. 2:20; 2 కొరింథీ. 10:3 - మానవ శరీరము
   - బి. యోహాను 1:13; రోమా 3:20 - మానవునికి అవసరమైనదంతయు అయి ఉన్నది.
   - సి. యోహాను 1:14 - క్రీస్తు యొక్క
   - డి. రోమా 7:5; 8:8,9 - మానవుని యొక్క మరణార్థమైన స్థితి
   - ఇ. గలతీ. 3:3; 6:8 - క్రైస్తవునిలో తాత్కాలిక మూలము.
   - ఎఫ్. యోహాను 3:6 - "క్రీస్తునందు" క్రొత్త ఆత్మీయ జన్మకు వ్యత్యాసముగా ఆదాము వలె జన్మించిన మానవుని స్థితి.
2. శరీర సంబంధమైన (సర్కికాస్, sarkikas) రోమా 7:14-శరీర స్వభావమును కలిగియుండుట అంటే ఇంద్రియసంబంధమైనవి దేవుని ఆత్మకు బదులు జంతు కోరికల చేత, మానవుని స్వభావము చేత పరిపాలింపబడటం. ఈ పదము ఒక బలహీన క్రైస్తవునికి లేదా మానవుని సాధారణ పరిస్థితికి అన్వయించబడగలదు (1 కొరింథీ. 3:1).
3. మనస్సు (నాఊస్, nous) భావించుట, తీర్పు తీర్చుట మరియు నిశ్చయించు కొనుట మరియు గ్రహించుట తెలుసుకొనుటకు వాటిని ఇముడ్చుకొనియున్న మనస్సాక్షి యొక్క స్థానము అని సాధారణముగా చెప్పవచ్చు.

## పాఠము

మోషే ధర్మశాస్త్రము లేదా అటువంటి ధర్మశాస్త్రము నుండి క్రైస్తవులు విడుదల పొందియున్నారనుటకు మన పాఠము యొక్క పేరు ఒక కారణమైయున్నది. తిరిగి జన్మించిన క్రైస్తవులముగా మనము వాస్తవముగా ద్వంద్వ స్వభావమును కలిగియుంటాము (2 కొరింథీ. 4:16). "క్రీస్తునందు" మనము జన్మించియుంటిమి. కాని ఇప్పటికి మనము "ఆదామునందు" స్వభావమును కలిగియున్నాము. మన భౌతిక జన్మ ఆదామును పోలియుండెను. మనము శరీరమైయున్నాము. కాబట్టి ముందు ఉన్నటు వంటి పదనిర్వచనములైన గ్రీకు పదములు సార్క్స్ మరియు సార్కికాస్ అను వాటికి మనము శ్రద్ధ చూపించవలసిన అవసరత ఉన్నది.

ఈ అనుభవములో శరీరము అను పదము మానవునికి అవసరమైనదంతటిని కలిగియుంటుంది. మనము మంచి చెడ్డల తెలివిని పొందియున్నాము. మరియు మనల్ని మనము తీర్పుతీర్చుకొను విషయములో ఆ తెలివిని ఉపయోగించు దశకు మన మనస్సాక్షి పరిపక్వత చెందినదైయున్నది. మన పాపములను గూర్చి మనము అవమానభరితులమైతిమి. ఒక పాపిగా శరీరము అను పదము చెడు అక్షరార్థమును సూచిస్తున్నది. లోకములో ఆదామునందు మానవాళి శరీరానుసారమైన మనస్సు కలిగినవారైయున్నారు. మరియు అతని లేక ఆమె యొక్క శరీరము పాపమునకు సాధనములుగా మారును. శరీరము దురాశపూరితమైనది. కాబట్టి ప్రజలు వారి దురాశకు బానిసలుగా మారుచున్నారు.

ఆదామునందు ధర్మశాస్త్రము క్రింద జీవించినవారు దేవుని యెడల ఫలించడానికి బదులుగా ధర్మశాస్త్రమును బట్టి పాపపు దురాశలను కలిగియున్నారు. వారు మరణము కొరకై ఫలించునట్లుగా తమ్మును తామే కనుగొందురు (7:7-12). ధర్మశాస్త్రము చేత, పాపము వలన వారు చేసిన చర్యలు దేవుని సహవాసము నుండి వారిని తోలివేసెను. మరియు దేవుని స్వభావమునకు వ్యతిరేకముగా వారి గుణములు వృద్ధియగుచుండెను. వారి నీతి కొరకు ధర్మశాస్త్రపు క్రియల మీద ఆధారపడు వారిని ఇది వివరించును (రోమా 3:27-31; 9:30-32).

రోమా పత్రిక 6వ అధ్యాయములో క్రైస్తవులముగా పాపము యొక్క మన పాత శరీరము మన అంతరంగ పురుషుడు, క్రీస్తుతో మృతిపొంది అదే శరీరముపై అధికారము కలిగియుండుటకై మరలా తిరిగి లేచెను. అదే మరణములో మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రము నిమిత్తమై మనము మృతిపొందితిమి (7:4). బాప్తిస్మము చేత మన క్రొత్త జన్మలో ఏమి మృతిచెందలేదో మనము జ్ఞాపకము చేయబడవలెను. మన శరీర అవయవములు చావలేదు. మంచి చెడ్డల తెలివినుండి మనము పారిపోలేదు. మన అంతరంగ పురుషుడు చనిపోయెను. మన అంతరంగ పురుషుడు పాపము మరణము మరియు దేవుని ఉగ్రతల నుండి విడుదల పొందెను. మనము ఇప్పటికి శారీరక దేహమును కలిగియున్నాము. ఇది ఇప్పటికిని దురాశకు లోనవుటకు అవకాశమున్నది. మనము తప్పక పరిష్కారము చూచుకొనవలెను (యాకోబు 1:13-15). ఒక క్రైస్తవునిగా "క్రీస్తునందు" ఇది మన ప్రస్తుత పరిస్థితియైయున్నది. మనము ఆత్మమూలముగా జన్మించితిమి. మనమిక ఏ మాత్రము పాపపు స్వభావము చేత స్వాధీనపరచబడ జాలము. కాని శరీర బలహీనతతో మనము బాధపడెదము (రోమా 6:19; 7:5). ఒక క్రైస్తవుని యుద్ధము మనస్సు మరియు శరీరము మధ్య లేదా అంతరంగపురుషుడు మరియు బాహ్యాపురుషుడు మధ్య ఉన్నది.

*మీరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసిన వారైయుందురు గాని ఆత్మచేత శారీరక క్రియలను చంపినయెడల జీవించెదరు* రోమా 8:13.

ఇది ప్రతి క్రైస్తవునికి ఎల్లప్పుడు కొనసాగే యుద్ధమైయున్నది (1 కొరింథీ. 9:27). ఇది ఆత్మీయ మరణమునుగాని ఆత్మీయ జీవమును గాని ఫలితమివ్వవచ్చు. అపవాది శరీరము కొరకు లాగుచున్నది. దేవుడు, యేసు మరియు పరిశుద్ధాత్మ మన అంతరంగ పురుషుని యొక్క మనస్సు మరియు హృదయము కొరకు లాగుచున్నారు. "క్రీస్తునందు" అను దృక్పథమును కృపలన్నిటితో దేవుడు మనకు ఎందుకు ఇచ్చెనో మనము చూడ గలము (ఎఫెసీ. 1:3-14). అంతరంగపు మనుష్యునిలో క్రొత్తనిబంధన ఒక వాస్తవముగా మారుటను మన ప్రస్తుత ద్వంద్వ స్వభావము నిషేధించును. మన అవమానము నుండి మనస్సాక్షిని శుద్ధిచేయుట కొనసాగించుటకు క్రీస్తు రక్తములో విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడు సిద్ధాంతములు లేకుండా అది జరుగును. మన మనస్సాక్షి నుండి అవమానమును తీసివేయుట అనునది పరిశుద్ధాత్మ మనతో సహవసించు టకును మరియు మనలను నడిపించుటకును ద్వారము తెరిచెను. మన బైబిలు గ్రంథములో ఆయన ప్రేరేపించి వ్రాయించిన ఆయన వాక్యమే మనలను నడిపించుట కొరకైన ఆయన ముఖ్య సాధనమైయున్నది.

మోషే ధర్మశాస్త్రము నుండి క్రైస్తవులు ఎందుకు విడుదల పొందవలెనో మనము చూడగలము. ఒక వ్యక్తి పాపము నుండి పూర్తిగా విడిపించబడనంతవరకు మోషే ధర్మశాస్త్రము వంటి ఖండించే ధర్మశాస్త్రమును ఒక వ్యక్తి పైకి నీవు తీసుకొని రాలేవు. పాపము దృష్టించబడి పాపి అవమానభరితముగా ప్రకటింపబడును. మన ద్వంద్వ స్వభావములో ప్రతి సందర్భములో మంచిని కోరుకొనుటకు క్రైస్తవలు శక్తిమంతులు కారు; కాబట్టి, ధర్మశాస్త్రము క్రింద పాపము మన యజమానియగును.

మన వాక్య భాగములో మనము అనే వ్యక్తిగత పదము ప్రతి క్రైస్తవుని అంతరంగ పురుషుని సూచిస్తుంది. మన విశ్వాసము, పశ్చాత్తాపము మరియు బాప్తిస్మము ద్వారా మనము తిరిగి జన్మించితిమి. కాబట్టి దేవుని యెడల సేవ చేసే వారమై ఫలించేవారుగా ఉండుటయే మన గురియైయున్నది. మన జీవితముల ఫలము మన అలవాట్ల యొక్క ప్రవర్తనలో చూపబడినది (మత్తయి. 7:24). మన అలవాట్లు మన మనస్సు మరియు హృదయము యొక్క బాహ్యస్థితియైయున్నది (యాకోబు 2:12). మన మనస్సులు మరియు హృదయములు మన గుణము మరియు వ్యక్తిత్వము యొక్క సింహాసనములైయున్నవి (1 కొరింథీ. 2:16; 1 యోహాను 3:21-24). క్రైస్తవులు పాత పాపపు గుణములను తీసివేసికొనుటకు ఎల్లప్పుడు పోరాడుచున్నారు. క్రీస్తు గుణములను ధరించుకొనుటకు క్రైస్తవులు ఎల్లప్పుడు పోరాడుచున్నారు (ఎఫెసీ. 4:20,24; కొలొస్స. 3:5-11). అదే సమయములో మన పాపపు స్వభావము యొక్క దురాశను పనిచేయని స్థితిలో మనము తప్పక ఉంచవలెను (రోమా 13:14). మనము భౌతికముగా మరణించువరకు ఈ ఒత్తిడి కొనసాగును. మన విజయవంతమైన భౌతిక మరణము మన ద్వంద్వ స్వభావమును అంతము చేయును. దేవుని మరియు క్రీస్తు ఆత్మ మనతో సహవాసములో ఉన్నట్లయితే మన ఆత్మ (స్వభావము) దేవుని యెడల సజీవుమైనదైయుంటుంది. మన పునరుత్థానమందు మన ఆత్మీయ స్వభావమును అభినందించుటకు క్రొత్త ఆత్మీయ శరీరమును మనము పొందుకుంటాము (రోమా 8:9-11).

*ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, -విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా , నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక.* 1 కొరింథీ. 15:54-57.

వాస్తవముగా, యేసుక్రీస్తునందు మనము కృపలో ఉన్నాము. మోషే ధర్మశాస్త్రము క్రింద కాదు అందుకు దేవునికి స్తోత్రము. లేదంటే లోకములో ఆదామునందు అది ఉండియున్నట్లుగా ఇప్పటికి పాపము మన యజమానియగును. "మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు" రోమా 6:14.

మన ప్రస్తుత పరిస్థితి 7వ అధ్యాయము చివరి వచనములో బాగా చెప్పబడినది. "మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను." కాగా మనస్సు విషయములో నేను దైవ నియమమునకును, శరీర విషయములో పాపనియమమునకును దాసుడనైయున్నాను" (7:25). దినదినము పరిశుద్ధాత్మ సహాయముతో పాపమునకు సేవను తగ్గించు కొంటూ మరియు దేవునిపట్ల సేవను పెంచుకుంటున్నాము. మరెక్కువుగా మనస్సుయొక్క చిత్తము దాని విధానమును పొందును. దేవుడ్ని సేవించాలని ఇష్టపడు ఒక క్రైస్తవుని యొక్క ఏకైక అవరోధము శరీరము అడుగు విషయములైయున్నవి.

భౌతిక మరణములో ఆ అవరోధము తొలగించబడుతుంది. పరలోకములో మన దేవునితో నిత్యత్వముగా మనస్సు ఏమి చేయాలని తలస్తుందో దానిని మన అంతరంగపురుషుడు చేయగలడు. ఇది నమ్మకస్తులైన క్రైస్తవులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొను ఒక మార్గమైయున్నది (మత్తయి 25:34). దేవుడు పరిపాలించు వాతావరణము అనే దృక్పథములో దైవచిత్తము మరియు దేవుని రాజ్యము రెండూ పర్యాయపదాలు. నేడు, క్రైస్తవులమైన మనం మన జీవితాలపై యేసుక్రీస్తు ప్రభువై యుండునట్లు చేయాలి. ఇది ప్రతీసారి జరుగకుండా నిరోధించు కొన్ని ఉన్నాయి. ఆ అవరోధాలలో ఒకటి మనం జీవించే శరీరము. ఈ అవరోధము మన భౌతిక మరణములో మరియు భౌతిక పునరుత్థానములో తొలగించబడుతుంది. మనం

దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోగలము; అంటే, మన స్వంత చిత్తముపై ఆయన సంపూర్ణమైన ప్రభుత్వమును మనం కలిగియుండగలము. మనం ఆయన ప్రభుత్వాన్ని మనకు నిత్యత్వముగా పొందుతాము. "స్వతంత్రత" అంటే అర్థమిదే.

కాని దేవుణ్ని సేవించుటకు ఇష్టపడని తిరిగి జన్మించిన క్రైస్తవుని గూర్చి ఏమిటి? అతని సమస్యలన్నిటిని అతని భౌతిక మరణము సరిచేయలేదని మనము చూడగలము మన చిత్తము దేవుణ్ని సేవించుటయేనా కాదా అను దానిని గమనించుటకు మన హృదయములను మనస్సులను మనము పరిశీలించవలెను. దేవుని ధర్మశాస్త్రమును మనము సంపూర్ణముగా అనుసరించుటలేదు. అనుటకు మన భౌతిక శరీరమే కారణమా? ఒకవేళ కాకపోతే మన భౌతిక మరణము మన అన్ని సమస్యలను పరిష్కరించదు. మనము ఇప్పటికి మనస్సు యొక్క సమస్యను కలిగియున్నాము. మరణమగు శరీరమునుండి మనము తీసివేయబడినను దేవుణ్ని సేవించుటకు అది ఇష్టపడదు. అంతరంగపురుషుణ్ని ఇది నిత్య నరకములోనికి నడిపించును. అంతరంగపురుషుడు అనగా నిజమైన నీవు

మనమిప్పటికిని మోషే ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారమైతే పాపము మన యజమానియగును. కాని మనము కృపయందు ఉన్నాము. మరియు మన అంతరంగ పురుషునితో దేవుని ధర్మశాస్త్రమును మనము సేవించగలము. ఏదో ఒక రోజున శరీరము నుండి మనము పూర్తిగా విడుదల పొంది దురాశకు ఉన్న అవకాశమనే సమస్యనుండి విడుదల పొందుతాము. మన ద్వంద్వ స్వభావమునకు బదులు విశ్వాసము చేత "క్రీస్తునందు" నడుచు వారికి ఇప్పుడు ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).

యేసుక్రీస్తు ద్వారా దేవునికి వందనములు

## చర్చకోసం ప్రశ్నలు

1. ఒక క్రైస్తవుడు ఏ భావంలో ద్వంద్వ స్వభావమును కలిగియున్నాడు?
2. ఈ పాఠము యొక్క లేఖనములో మనము అను వ్యక్తిగత పదము క్రైస్తవుని స్వభావము యొక్క ఏ భాగమును సూచిస్తుంది?
3. దేవుని ధర్మశాస్త్రము యెడల అంతరంగపురుషుని (సరైనది చేయాలనికోరునది) యొక్క వైఖరి ఏమిటి?
4. శరీరము యొక్క ఆశ ఏమిటి?
5. ఒక క్రైస్తవుడు అతని లేక ఆమె శారీరక దేహములో బందీగా ఎలా మారును?
6. మోషే ధర్మశాస్త్రము క్రింద దేవుని యెడల ఒక క్రైస్తవుడు ఫలించనివాడైయున్నాడు. ఎందుకు?
7. ఒక క్రైస్తవుని యుద్ధ పోరాటమును నిర్వచించుము?
8. మన ద్వంద్వ స్వభావమునకు బదులు యేసువలె మనము వృద్ధియగునట్లు క్రైస్తవులైన మనకు దేవుడిచ్చిన ఆశీర్వాదములను పేర్కొనుము.
9. అంతరంగ పురుషుడు మరియు బాహ్యపురుషుడు మధ్య ఒత్తిడి ఎప్పటివరకు ఉంటుంది?
10. రోమా 7:25 లో ఒక క్రైస్తవుని గూర్చిన వాస్తవమైన మాట యొక్క దృక్పథముతో ఒక క్రైస్తవుడు పరిపక్వత చెందుచుండగా ఈ పరిస్థితి ఎలా మారును?